# ఏపీపీఎస్సీ గ్రూప్ -2 మెయిన్స్ మోడల్ పేపర్

**46.** కింది వాటిలో కేంద్ర జాబితాలో లేని అంశం ఏది?
1) జనాభా లెక్కలు
2) జనాభా నియంత్రణ
3) అంతర్రాష్ట్ర వ్యాపారం
4) స్టాక్ ఎక్స్ఛేంజ్

**47.** ఉమ్మడి జాబితాలోని ఒక అంశంపై రాష్ట్రం చేసిన చట్టం కేంద్ర ప్రభుత్వ చట్టంపై ఎప్పుడు ఆధిపత్యం కలిగి ఉంటుంది?
1) రాష్ట్రం పూర్తి మెజారిటీతో ఆమోదించినప్పుడు
2) సుప్రీంకోర్టు నిర్ణయించినప్పుడు
3) జాతీయ ప్రయోజనం దృష్ట్యా అవసరమైనప్పుడు
4) రాష్ట్రపతి ఆమోదంతో రాష్ట్రం చట్టం చేసినప్పుడు

**48.** 1989-2014 మధ్య కేంద్రంలో ఏర్పడిన ప్రభుత్వాలు?
1) బలమైనవి 2) బలహీనమైనవి
3) సంకీర్ణ ప్రభుత్వాలు
4) 2, 3

**49.** వివిధ రాష్ట్రాల విధాన సభ సభ్యుల సంఖ్యకు సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) అసోం - 126 2) కేరళ - 142
3) గుజరాత్ - 182
4) ఒడిశా 147

**50.** మండల సంఘాలకు (జోనల్ కౌన్సిల్స్) సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) ఇవి సలహా సంఘాలు
2) రాష్ట్రాల పునర్విభజన కమిషన్ సిఫారసు మేరకు ఏర్పడినవి
3) మండల సంఘాలకు ఛైర్మన్ - కేంద్ర హోం శాఖమంత్రి
4) కేంద్రం - రాష్ట్రాల మధ్య సమస్యలను పరిష్కరిస్తాయి

**51.** ప్రజా ప్రాతినిధ్య చట్టం -1951లోని సెక్షన్ 8 ప్రకారం క్రిమినల్ కేసులో రెండేళ్ల కంటే ఎక్కువ శిక్ష పడినవారు ఎన్నేళ్ల వరకు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు?
1) శిక్షా కాలంతోపాటు 4 ఏళ్లు
2) శిక్షా కాలంతో పాటు 6 ఏళ్లు
3) 4 ఏళ్లు 4) 6 ఏళ్లు

**52.** భారత రాజ్యాంగంలో ప్రస్తుతం 'రాజకీయ పార్టీ' అనే పదం ఎక్కడ ఉంది?
1) 10వ షెడ్యూల్ 2) ఆర్టికల్ 324
3) ఆర్టికల్ - 19 (1)
4) ఆర్టికల్ 352

**53.** నూతనంగా అఖిల భారత సర్వీసులను ఏ విధంగా ఏర్పాటు చేయవచ్చు?
1) సుప్రీంకోర్టు ఆదేశంతో
2) ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా
3) రాజ్యసభ చట్టం ద్వారా
4) పార్లమెంట్ చట్టం ద్వారా

**54.** పాలనాపరమైన సంస్కరణలకు వీరప్ప మొయిలీ నేతృత్వంలో 'రెండో పరిపాలన సంస్కరణల కమిషన్'ను నియమించింది?
1) ఎన్.డి.ఎ. ప్రభుత్వం
2) యు.పి.ఎ. ప్రభుత్వం
3) యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం
4) నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం

**55.** కేంద్ర - రాష్ట్రాలకు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
ఎ) రాజమన్నార్ కమిటీ- డి.ఎం.కె. ప్రభుత్వం
బి) పశ్చిమబెంగాల్ మెమోరాండమ్ - కాంగ్రెస్ ప్రభుత్వం
సి) ఆనంద్‌పూర్ సాహెబ్ తీర్మానం - అకాలీదళ్ పార్టీ
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**56.** ఆంధ్రప్రదేశ్‌లో పటేల్, పట్వారీ వ్యవస్థలను ఎప్పుడు రద్దు చేశారు?
1) 1981 2) 1982
3) 1983 4) 1984

**57.** స్థానిక సంస్థలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) ఫిర్కా ప్రయోగం - టంగుటూరి ప్రకాశం పంతులు
2) మార్తాండం ప్రయోగం - స్పెన్సర్, హచ్
3) బరోడా ప్రయోగం - టి.టి. కృష్ణమాచారి
4) ఇటావా ప్రయోగం - అల్బర్ట్ బెయిన్

**58.** నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం తొలిసారిగా ఏ రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించారు?
1) ఆంధ్రప్రదేశ్ 2) పశ్చిమ బెంగాల్
3) కేరళ 4) కర్ణాటక

**59.** స్థానిక ప్రభుత్వాలకు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ఆర్టికల్ 243 (K)- ఎన్నికల సంఘం
బి) ఆర్టికల్ 243 (I)- ఆర్థిక సంఘం
సి) ఆర్టికల్ 243 (T)- వార్డ్ కమిటీలు
డి) ఆర్టికల్ 243 (ZD)- జిల్లా ప్రణాళిక సంఘం
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, డి

**60.** పెసా చట్టం - 1996 ఎవరికి ఉద్దేశించింది?
1) దళితులు, గిరిజనులు
2) దళితులు 3) గిరిజనులు
4) వెనకబడిన వర్గాలు, దళితులు, గిరిజనులు

**61.** కేంద్రంలో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన పార్టీ??
1) జనతాదళ్ 2) జనతాపార్టీ
3) సంయుక్త లోక్‌దళ్ 4) లోక్‌దళ్

**62.** వివిధ పార్టీల నినాదాలకు సంబంధించి కింది వాటిలో సరైంది?
ఎ) భూమిపుత్రుల సిద్ధాంతం - శివసేన
బి) సామాజిక న్యాయం - జనతాదళ్
సి) ఇండియా షైనింగ్ - బి.జె.పి.
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**63.** మౌలిక రాజ్యాంగంలో కేంద్ర పాలిత ప్రాంతాలను ఏ భాగంలో పేర్కొన్నారు?
1) A 2) B 3) C 4) D

**64.** రాష్ట్రాల ఏర్పాటుకు సంబంధించి కింది వాటిలో సరైన వరస క్రమం ఏది?
ఎ) మిజోరాం బి) మణిపూర్
సి) అరుణాచల్‌ప్రదేశ్
డి) హిమాచల్‌ప్రదేశ్
1) డి, బి, ఎ, సి 2) డి, ఎ, బి, సి
3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, డి, సి

**65.** ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ కమిటీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ఆరు ప్రతిపాదనలు సూచించింది
బి) తొమ్మిది అధ్యాయాలతో నివేదిక సమర్పించింది
సి) తొమ్మిదో అధ్యయనాన్ని 'కాన్ఫిడెన్షియల్'గా పేర్కొన్నది
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**66.** కింది వాటిలో రాజ్యాంగ బద్ధ సంస్థ ఏది?
1) జాతీయ మైనారిటీ కమిషన్
2) భాషాపర మైనారిటీ కమిషన్
3) జాతీయ వినియోగదారుల మండలి
4) మండల సంఘాలు

**67.** భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు పునరుద్ధరణ గురించి, భూభాగాల పరస్పర మార్పిడి కోసం చేసిన రాజ్యాంగ సవరణ ఏది?
1) 98 2) 99
3) 100 4) 101

**68.** రామానందన్ ప్రసాద్ కమిటీ సూచించిన 'క్రిమీలేయర్' అనేది విద్యా, ఉద్యోగాల్లో ఎవరికి వర్తిస్తుంది?
1) ఎస్సీ 2) ఎస్టీ
3) ఓబీసీ 4) పై వారందరికీ

**69.** కింది వాటిలో సరికానిది ఏది?
1) రంగనాథ్ మిశ్రా కమిటీ - మైనారిటీల స్థితిగతులపై
2) వీరప్ప మొయిలీ కమిటీ - ఓబీల స్థితిగతులపై
3) సచార్ కమిటీ - ముస్లింల స్థితిగతులపై
4) దిలీప్‌సింగ్ భూరియా - దళితుల స్థితిగతులపై

**70.** కింది వాటిలో భారత రాష్ట్రపతి నియమించే కమిషన్ ఏది?
1) జాతీయ మైనారిటీ కమిషన్
2) జాతీయ బీసీ కమిషన్
3) జాతీయ ఎస్సీ కమిషన్
4) పైవన్నీ

**71.** వికలాంగులు, వృద్ధులు కేంద్రంలో ఏ మంత్రిత్వ శాఖ పరిధిలోకి వస్తారు?
1) సంక్షేమశాఖ 2) న్యాయశాఖ
3) సామాజిక న్యాయం సాధికారత
4) సాంఘిక, సంక్షేమ శాఖ

**72.** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2012 డిసెంబర్ 3న అమల్లోకి వచ్చిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కాల పరిమితి?
1) ఐదేళ్లు 2) పదేళ్లు
3) 15 ఏళ్లు 4) కాలపరిమితి లేదు

**73.** బిల్లుల రూపకల్పనలో ఒక సభ పొరపాటును మరో సభ సరిదిద్దడాన్ని ఏమంటారు?
1) కరెక్షన్ ఆఫ్ పారాడాక్స్
2) డాక్ట్రిన్ ఆఫ్ రిపగ్నెన్సీ
3) కరెక్షన్ ఆఫ్ చాంబర్
4) డాక్ట్రిన్ ఆఫ్ కరెక్షన్

**74.** జైళ్లలో పనిచేసే కార్మికులకు కూడా కనీస వేతనాల చట్టం వర్తిస్తుందని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు చెప్పింది?
1) వి.ఎన్. ఖరే కేసు 2) దీనా కేసు
3) జ్ఞాన్ కౌర్ కేసు 4) చరణ్‌లాల్‌కేసు

**75.** లోక్‌పాల్ చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2012 జనవరి 1
2) 2013 జనవరి 1
3) 2014 జనవరి 1
4) 2015 జనవరి 1

**76.** ఖారవేలుడ్ని 'మూషికాధిపతి'గా పేర్కొన్న శాసనం ఏది?
1) గుంటుపల్లి శాసనం
2) గిర్నార్ శాసనం 3) అంధే శాసనం
4) హాతిగుంఫా శాసనం

**77.** 'ఇండియన్ కాంట్'గా పేరొందిన ప్రముఖ బౌద్ధ పండితుడు ఎవరు?
1) ఆచార్య నాగార్జునుడు
2) ఆర్యదేవ 3) ధర్మకీర్తి
4) బుద్ధపాలిత

**78.** శాతవాహనుల కాలం నాటి నిగమ సభలను ప్రస్తావించిన శాసనం ఏది?
1) కార్లే శాసనం 2) భట్టిప్రోలు శాసనం
3) మ్యాకదాని శాసనం
4) అమరావతి శాసనం

**79.** అత్యధిక భాషల్లోకి అనువాదమైన, 'జయ మంగళ' అనే మరో పేరున్న ప్రముఖ గ్రంథం ఏది?
1) అర్థశాస్త్రం 2) లీలావతి పరిణయం
3) నీతిశాస్త్రం 4) కామసూత్ర

**80.** 'రాజర్షి వధు'గా పేరొందిన ప్రముఖ శాతవాహన రాణి ఎవరు?
1) గౌతమీ బాలశ్రీ 2) నాగానిక
3) వాసిష్ఠీ దేవి 4) లీలావతి

**81.** శాతవాహనుల కాలంలో సైనికదళంలో గూఢచారులను ఏమని వ్యవహరించేవారు?
1) పరిండవార 2) ప్రతీహార
3) రజ్జుగాహక 4) నిబంధకార

**82.** ఆంధ్రులకు తమ పూర్వవైభవాన్ని స్ఫురణకు తెచ్చిన 'ఆంధ్రుల చరిత్ర' గ్రంథాన్ని ఏ సంస్థ ప్రచురించింది?
1) సునీత బాల సంఘం
2) రాజరాజ నరేంద్ర భాషానిలయం
3) శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం
4) విజ్ఞాన చంద్రికా మండలి

**83.** తెలుగు ప్రజలున్న ప్రాంతాలను 1911లోనే ఒక మ్యాప్‌గా రూపొందించిన వారెవరు?
1) జొన్న విత్తుల గురునాథం
2) ఉన్నవ లక్ష్మీనారాయణ
3) 1, 2 4) వల్లా శేషగిరి

**84.** ప్రథమాంధ్ర మహాసభ అధ్యక్షుడు ఎవరు?
1) బి.ఎన్. శర్మ
2) బెజవాడ గోపాలరెడ్డి
3) రామదాసు పంతులు
4) న్యాపతి సుబ్బారావు

**85.** 'విశాలాంధ్ర మహాసభ'ను ఎవరు స్థాపించారు?
1) పట్టాభి సీతారామయ్య
2) అయ్యదేవర కాళేశ్వరావు
3) నీలం సంజీవరెడ్డి 4) గౌతు లచ్చన్న

**86.** భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు 1953లో నియమించిన రాష్ట్ర పునర్విర్మాణ సంఘం అధ్యక్షుడు ఎవరు?
1) ఫజల్‌అలీ 2) వాంఛూ
3) హెచ్.ఎన్. కుంజ్రూ
4) కె.ఎం. ఫణిక్కర్

**87.** ఆంధ్ర, తెలంగాణ ప్రాంత నాయకుల మధ్య జరిగిన పెద్దమనుషుల ఒప్పందానికి సంబంధించి కింది వాటిలో సరైంది?
1) 1956 ఫిబ్రవరి 20న జరిగింది
2) ఆంధ్రప్రాంతం తరఫున గోపాలరెడ్డి, సంజీవరెడ్డి, గౌతు లచ్చన్న పాల్గొన్నారు
3) తెలంగాణ తరఫున కె.వి. రంగారెడ్డి, మర్రి చెన్నారెడ్డి, జె.వి. నర్సింగ రావు పాల్గొన్నారు
4) పైవన్నీ సరైనవే

**88.** 1937లో 'శ్రీబాగ్ ఒడంబడిక' ఎవరి మధ్య జరిగింది?
1) ఆంధ్ర, మద్రాస్ నాయకులు
2) ఆంధ్ర, రాయలసీమ నాయకులు
3) ఆంధ్ర, తెలంగాణ నాయకులు
4) తెలంగాణ, రాయలసీమ నాయకులు

**89.** మధుర భక్తికి సంకేతమైన 'రాధ' ప్రస్తావన కనిపిస్తున్న శాతవాహన కాలంనాటి గ్రంథం ఏది?
1) సమయసార
2) కాతంత్ర్య వ్యాకరణం
3) బృహత్కథ 4) గాథాసప్తశతి

**90.** హాల చక్రవర్తి ఏ పుణ్యక్షేత్ర సమీపంలో శ్రీలంక కన్య లీలావతిని వివాహం చేసుకున్నాడని ప్రతీతి?
1) ద్రాక్షారామం 2) సింహాచలం
3) అమరారామం 4) అన్నవరం

**91.** దక్షిణ ప్రాంతం నుంచి మగధపై దాడిచేసిన మొదటి వ్యక్తి, జైన విగ్రహాలను ఉత్తరాది నుంచి దక్షిణ ప్రాంతానికి తీసుకొచ్చిన వ్యక్తి ఎవరు?
1) లంబోధర 2) ఖారవేలుడు
3) రెండో శాతకర్ణి
4) రెండో పులోమావి

**92.** ప్రముఖ జైన పండితుడు కొండకుందాచారి స్థాపించిన 'సరస్వతి గచ్ఛలు' దేనికి సంబంధించినవి?
1) జైనుల ఆవాసాలు
2) ప్రార్థనా మందిరాలు
3) విద్యాలయాలు 4) ప్రత్యేక ప్రార్థనలు

**93.** శ్రీశైలంలో 'వీర శిరోమంటపం' ఎవరు నిర్మించారు?
1) హరిహర రాయలు
2) గుణగ విజయాదిత్యుడు
3) ప్రోలయ నాయక 4) అనవేమారెడ్డి

**94.** 'ఆంధ్ర సురత్రాణ' అనేది ఎవరి బిరుదు?
1) కాపయ నాయకుడు
2) ప్రోలయ నాయకుడు
3) కుమారగిరిరెడ్డి 4) అనపోతారెడ్డి

**95.** కన్నడ ఆదికవి 'పంప'ను పోషించిన రెండో అరికేసరి దండనాథుడు ఏ వంశానికి చెందినవారు?
1) రేనాటి చోళులు 2) తెలుగు చోళ
3) వేములవాడ చాళుక్యులు
4) కాకతీయులు

**96.** రెడ్డిరాజుల కాలంలో ప్రాచుర్యంలో ఉన్న 'జక్కుల పురంధ్రి' అంటే?
1) యక్షగానం 2) పండుగ
3) పన్ను 4) శిక్ష

**97.** 'దక్షిణాపథపతి' అనేది ఏ శాతవాహన రాజు బిరుదు?
1) మొదటి శాతకర్ణి 2) రెండో శాతకర్ణి
3) గౌతమీపుత్ర శాతకర్ణి
4) సిముఖుడు

**98.** మోటుపల్లిలో అభయశాసనం వేసిన పాలకుడు ఎవరు?
1) గణపతిదేవ- కాకతీయ
2) అనవేమారెడ్డి - రెడ్డి
3) రెండో దేవరాయ - విజయనగర
4) పై వారందరూ

**99.** స్త్రీలు పాడుకునే జానపద పాటలు ఎక్కువగా ఉన్న శాసనం ఏది?
1) ధర్మవరం శాసనం
2) అద్దంకి శాసనం 3) చేబ్రోలు శాసనం
4) నాసిక్ శాసనం

**100.** 'సింహం ఆకృతి'లో నరసింహస్వామి విగ్రహం ఉన్న తొలి గుడి ఏ ప్రాంతంలో ఉంది?
1) కదిరి 2) అహోబిలం
3) యాదగిరి 4) నెమలిపురి

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 1 | 3) 2 | 4) 2 | 5) 4 |
| 6) 3 | 7) 2 | 8) 4 | 9) 3 | 10) 4 |
| 11) 3 | 12) 1 | 13) 4 | 14) 1 | 15) 3 |
| 16) 3 | 17) 1 | 18) 4 | 19) 4 | 20) 2 |
| 21) 1 | 22) 2 | 23) 1 | 24) 3 | 25) 4 |
| 26) 4 | 27) 4 | 28) 1 | 29) 4 | 30) 1 |
| 31) 4 | 32) 3 | 33) 2 | 34) 4 | 35) 2 |
| 36) 1 | 37) 4 | 38) 4 | 39) 3 | 40) 2 |
| 41) 1 | 42) 3 | 43) 3 | 44) 1 | 45) 1 |
| 46) 2 | 47) 4 | 48) 4 | 49) 2 | 50) 4 |
| 51) 2 | 52) 1 | 53) 4 | 54) 2 | 55) 3 |
| 56) 4 | 57) 3 | 58) 4 | 59) 4 | 60) 3 |
| 61) 2 | 62) 4 | 63) 3 | 64) 1 | 65) 1 |
| 66) 2 | 67) 3 | 68) 3 | 69) 4 | 70) 3 |
| 71) 3 | 72) 2 | 73) 1 | 74) 2 | 75) 3 |
| 76) 1 | 77) 3 | 78) 2 | 79) 4 | 80) 1 |
| 81) 1 | 82) 4 | 83) 3 | 84) 1 | 85) 2 |
| 86) 1 | 87) 4 | 88) 2 | 89) 4 | 90) 1 |
| 91) 2 | 92) 3 | 93) 4 | 94) 1 | 95) 3 |
| 96) 1 | 97) 1 | 98) 4 | 99) 2 | 100) 4 |

మిగతా రేపటి 'విద్య'లో...